RNI No.APTEL/2011/38267

# ప్రత్యక్ష సాక్షి

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయుటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 023 బుధవారం 29-07-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

## వరుణుడి కరుణకై శ్రీ ఆంజనేయ స్వామికి "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు..







**ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్**

రాష్ట్రంలో సకాలంలో సమృ ద్ధిగా వర్షాలు కురిసి, రైతులు సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు పుష్కలంగా పండా లని ఆకాంక్షిస్తూ అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోనిఅల్ఫోర్స్ బాలుర రెసిడెన్షియల్ జూని యర్ కళాశాల ప్రాంగణంలో కొలువై ఉన్న ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి అభిషేకం, అర్చన, ప్రత్యేక నైవేద్యం తదితర పూజా కార్యక్రమా లను భక్తిశ్రద్ధలతో నిర్వ హించడం జరిగిందని ఆయన తెలిపారు. అనం తరం స్వామివారిని దర్శిం చుకుని వరుణ దేవుని అనుగ్రహంతో సమృద్ధిగా వర్షాలు కురిసి, రైతాంగం సంతోషంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారో గ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విఎన్ ఆర్ ఫౌండేషన్ కార్యకర్తలు, సిబ్బంది మరియు విద్యా ర్థులు పాల్గొన్నారు.

**అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల - భగత్ నగర్ లో ఘనంగా జగన్నాథ రథయాత్ర..** జగన్నాథ రథయాత్రకు మన భారతదేశంలో ప్రత్యేకత ఉన్నదని మరియు గొప్ప చరిత్ర గలదని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక భగత్ నగర్ లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠ శాలలో వేడుకగా నిర్వహిం చిన జగన్నాధుని రథయాత్ర మరియు పండరిపుర యాత్ర ఉత్సవాలను నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ జగన్నాధుని రథ యాత్ర భారతదేశంలోని అత్యంత ప్రాచీన వైభవ మయమైన హిందూ పండుగలో ఒకటి..

ఈ మహోత్సవం ప్రతీ సంవత్సరం ఒడిస్సా రాష్ట్రంలోని పూరీలోని జగన్నాధుని ఆలయంలో ఘనంగా నిర్వహించబడు తుందని తెలుపుతూ శ్రీ జగన్నాధుడు, జలభద్రుడు, సుభద్ర దేవి ఉ త్సవ విగ్ర హాలను అద్భుతమైన రథాలలో ఊరేగిస్తానని తెలుపుతూ ఈ యాత్ర ద్వితీయ రోజున ప్రారంభ మవుతుంది అని వారు చెప్పారు. అత్యంత పవిత్ర మైన సేవగా భావిస్తారని, ఈ యాత్రలో పాల్గొనడం వల్ల దైవ అనుగ్రహం, పుణ్యఫలం లభిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. జగన్నాథుడు తన భక్తుల వద్దకు స్వయంగా వచ్చి ఆశీర్వదిస్తున్న సంకేతంగా ఈ రథయాత్రను భావిస్తారని చెప్పారు ఈ ఉత్సవం సమానత్వం, భక్తి, సేవా భావం మరియు ఐక్యతకు గొప్ప సూచిక అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## హన్మకొండ ఎన్ఆర్ కన్వెన్షన్‌లో ఘనంగా టిజిఎస్ఆర్‌టిసి నేషనల్ మజ్దూర్ యూనియన్ సర్వసభ్య సమావేశం..

## 400 మందికి పైగా కార్మికుల హాజరు..

### యూనియన్ ఎన్నికల్లో ఐక్యంగా విజయం సాధించాలని పిలుపు..




**సాయి.. ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

టి జి ఎస్ ఆర్ టి సి.. నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వ ర్యంలో వరంగల్ రీజియన్ సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించబడింది. వరంగల్ రీజియన్ పరిధిలోని తొమ్మిది డిపోల నుండి 400 మందికి పైగా ఎన్ఎంయు కార్మికులు భారీ సంఖ్యలో హాజరై సమా వేశాన్ని విజయవంతం చేశారు.

ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా మాట్లాడుతూ, ఎన్ఎంయు ఉద్యమ చరిత్ర, కార్మికుల హక్కుల కోసం యూనియన్ చేసిన పోరాటా లు, జరుగబోయే యూనియన్ ఎన్నికల్లో ప్రతి కార్మికుడు ఐక్యంగా పనిచేసి ఎన్ఎంయు విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అనంతరం వరంగల్ రీజియన్ కార్యదర్శి యాకస్వామి మాట్లాడుతూ, యూనియన్ బలోపేతానికి ప్రతి సభ్యుడు క్రమశిక్షణతో పనిచేయాలని, కార్మికుల సమస్యల పరిష్కారమే ఎన్ఎంయు లక్ష్యమని స్పష్టం చేశారు. ఎన్నికల నేపథ్యంలో కార్యకర్తలు ప్రతి డిపోలో కార్మికులను కలుపుకొని యూనియన్ విజయానికి కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు.

సమావేశంలో వివిధ డిపోల ప్రతినిధులు, నాయకులు పాల్గొని కార్మికుల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. భారీ సంఖ్యలో కార్మికుల హాజరు, ఉత్సాహ భరిత వాతావరణం సమా వేశానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది హన్మకొండ ఎన్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన టి జి ఎస్ ఆర్ టి సి,నేషనల్ మజ్దూర్ యూనియన్ సర్వసభ్య సమా వేశంలో ప్రసంగిస్తున్న తెలంగా ణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా వేదికపై వరంగల్ రీజియన్ కార్యదర్శి యాక స్వామితో పాటు తొమ్మిది డిపోలా అధ్యక్షులు, కార్యదర్శు లు,కార్యవర్గ సభ్యులు, యూని యన్ నాయకులు,గ్యారేజ్ కార్మికులు పాల్గొన్నారు.

## పోరాటాలు మా పంథా..

## హక్కుల సాధన కోసం ఉద్యమిస్తాం...

### కాజీపేట రైల్వే డివిజన్ సాధించే వరకు పోరాడుతాం..

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం







**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన ఢిల్లీలో జంతర్‌మంతర్ ధర్నా కోసం తరలి వెళ్తున్న పార్టీ శ్రేణులకు ఆయన మంగళవారం ఉదయం కాజీపేట స్టేషన్ వెళ్లి సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భం గా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... పోరాటాలు మా పంథా అని, హక్కుల సాధన కోసం నిరంతరం ఉ ద్యమిస్తామని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన విధంగా తెలంగాణ రాష్ట్ర హక్కుల సాధనకు ఉద్యమం చేస్తామని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితి పార్టీగా మేము ఈ ప్రాంత ప్రజల అభీష్టం మేరకు పని చేస్తున్నామని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల 40 ఏండ్ల కోచ్ ఫ్యాక్టరీ కలను సాకరం చేసేందుకు పోరాడామని గుర్తు చేశారు. సాధించిన కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని, కాజీపేట రైల్వే డివిజన్ సాధన, భూమి ఇచ్చిన భూ బాధితులకు ఉద్యోగ అవకాశాలు, లోకో పైలెట్లు, రైల్వే పెండింగ్ ప్రాజెక్టుల సాధన కోసం వరంగల్ పశ్చిమ నియోజవర్గ పార్టీ శ్రేణులతో కలిసి ఈ నెల 30న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతి యుత ధర్నా నిర్వహించను న్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మాజీ కార్పొరేటర్లు సంకు నర్సింగ రావు, బొంగు అశోక్ యాదవ్, జోరిక రమేష్, సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్, ఐనవోలు సర్పంచ్ రఘువంశీ, నాయకులు పులి రజినీకాంత్, పులి విక్రమ్, దువ్వ కనకరాజు, కోండ్ర శంకర్, గబ్బెట శ్రీనివాస్, సుంచు అశోక్,సుధాకర్,అఫ్జల్, పున్నం చందర్,బరిగెల వినయ్, కిట్టు, నయీం జుబేర్, లడ్డు, గణేష్, రాబర్ట్,సదానందం, తదితరు లు పాల్గొన్నారు.

## ఓబిసిల ఉద్యమ ఫలితాలు అందుతాయి..

### జెన్ జీల ఆలోచనతో ఓబిసిలు ముందుకు వెళ్లాలి.. ఢిల్లీ కేంద్రంగానే ఓబీసీల ఉద్యమాలు సాగించాలి

### ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నాలో ఓబీసీ జాతీయ నాయకుడు తాడూరు శ్రీమాన్ వెల్లడి




**ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్**

చట్ట సభలలో ఓ బీసీలకు రిజర్వేషన్లు కేంద్రంలో ఓబీసీలకు మంత్రిత్వ శాఖ తప్పనిసరి చేయాలని సమయం ఆసన్నమైందని జాతీయ బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ వెల్లడించారు, మంగళవారం ఓబిసి ఉద్యమంలో రెండో రోజు ఉద్యమ కార్యచరణలో భాగంగా భాగంగా ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య అధ్యక్షతన ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది, తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి వందలాదిమంది ఓ బి సి ఉద్యమకారులతో పాటు బీసీ మహిళలు తరలిరాగా బీసీ నినాదాలతో జంతర్ మంతర్ హోరెత్తించినట్లు తాడూరి శ్రీమన్నారాయణ పేర్కొన్నారు,ఈ సందర్భంగా ఢిల్లీ కేంద్రంగా రెండో రోజు కార్యచరణలో భాగంగా తాడూరి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ 60 శాతం ఉన్న ఓబీసీలకు రాజ్యాంగపరంగా దక్కవలసిన వాటా దక్కడం లేదని పేర్కొన్నారు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఓబీసీలకు ఇస్తామని తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత మోసపూరిత విధానాలతో బీసీలకు నష్టం చేస్తున్నారని ఆవేదన చెందారు ,అగ్రవర్ణ భావజాలం గల రాజకీయ పార్టీలకు ఓబీసీలు తాబేదారులుగా పని చేయాలనిఆలోచించుకోవడం సిగ్గుచేటని అన్నారు, ఓబీసీ వర్గాలవారు ఓటు షేర్ ద్వారానే రాజ్యాధికారం సాధిస్తామని వెల్లడించారు, దళితులను మరియు మైనార్టీలను కలుపుకొని బీసీ హక్కుల సాధనకై ఉద్యమ ప్రణాళిక రూపొందించేందుకు ఆర్ కృష్ణయ్య ముందు పడాలని తాడూరు శ్రీమన్నారాయణ సూచించారు, జంతర్మంతర్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా నుండి 100 మంది బీసీ ఉ ద్యమకారులు పాల్గొని బీసీ చైతన్యం వెరిసెల నినాదాలు ఇస్తూ జంతర్ మంతర్ మారు మోగించారు, వీరితో ఇతర ఉద్యమకారులు కోరస్ అందుకోవడంతో జంతర్మంతర్ బీసీల చైతన్యం ప్రపంచం ముందు చాటి చెప్పినట్లు అయిందని శ్రీమాన్ అన్నారు.


## రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

### చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్

**డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్**

రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా హాస్పిటల్ ను మంగళవారం సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఓపీ విభాగాలు, క్యాజువాలిటీ, ఇతర వైద్య సేవల విభాగాలను పరిశీలించి, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ఏరియా హాస్పిటల్లో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ మరియు ఇతర సిబ్బంది సమిష్టిగా కృషి చేస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని, వారిని అభినందించారు.

అదేవిధంగా, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డా. మధు కుమార్ ఆసుపత్రి ని సమర్థవంతంగా నిర్వహిస్తూ వైద్య సేవల నాణ్యతను మెరుగుపరుస్తున్నారని ప్రశంసించారు. రోగుల సేవల విషయంలో సింగరేణి సంస్థ ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడదని, అన్నిరకాల వైద్య సౌకర్యాలను సంస్థ కల్పిస్తోందని తెలిపారు.



రోగులను కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫర్ చేసి అత్యుత్తమ వైద్యం అందిస్తున్నామని పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఏరియా హాస్పిటల్‌లో ఉన్న వైద్య సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెం డెంట్ (అడ్మిన్) డా. మధు కుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ మదార్ సాహెబ్, వైద్యులు, అధికారులు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా ప్రత్యేక ఉత్పత్తుల ఎగుమతుల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై పార్లమెంట్ లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

వరంగల్ జిల్లా ప్రత్యేక ఉత్పత్తు లకు అంతర్జాతీయ మార్కెట్ల లో మరిన్ని అవకాశాలు కల్పించడంతో పాటు, ఎగుమ తుల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్‌లో ప్రశ్నించారు. ప్రధానంగా వరంగల్ నుంచి చేనేత,వస్త్ర ఉత్పత్తులు, వ్యవసాయ, ఆహార ప్రాసెసింగ్ ఉ త్పత్తుల ఎగుమతుల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? ఎగుమతి దారులకు అందించిన ఆర్థిక సహాయం, మార్కెటింగ్ మద్దతు,నాణ్యత ధ్రువీకరణ, అంతర్జాతీయ మార్కెట్లలో ప్రవేశానికి చేపట్టిన కార్యక్రమా లు ఏమిటి? అని లోక్‌సభలో ప్రశ్న లేవనెత్తారు. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద వరంగల్ ఉత్పత్తులకు ఎగు మతుల పరంగా విశేష అవకా శాలు ఉన్నాయని లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. డిస్ట్రిక్ట్స్ యాజ్ ఎక్స్‌పోర్ట్ హబ్స్ కార్యక్రమం కింద వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాల్లో టెక్స్‌టైల్స్, వరంగల్ చేనేత తివాచీలు, గార్మెంట్లు, మామిడి, బియ్యం, మొక్క జొన్నలను ఎగుమతి సామర్థ్యం కలిగిన ప్రధాన ఉత్పత్తులుగా గుర్తించినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఎగుమతుల వృద్ధికి రూ. 25,060 కోట్లతో కేంద్ర ప్రభుత్వం 'ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ మిషన్'ను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. వాణిజ్య రుణాలు, వడ్డీ రాయితీలు, క్రెడిట్ గ్యారంటీలు, నాణ్యత ప్రమాణాలు,



బ్రాండింగ్, ప్యాకేజింగ్, లాజిస్టిక్స్, అంతర్జాతీయ మార్కెట్ యాక్సెస్ వంటి అంశాల్లో ఎగుమతిదారులకు మద్దతు అందించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లా డుతూ,వరంగల్ ప్రత్యేకత కలిగిన ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకు రావడమే తన లక్ష్యమని తెలిపారు. వరంగల్ రైతులు, చేనేత కార్మికులు,చిన్న పరిశ్రమలకు ప్రపంచ మార్కె ట్లలో అవకాశాలు పెరిగేలా పార్లమెంట్ వేదికగా నిరంతరం తన గళం వినిపిస్తా నని పేర్కొన్నారు.

# గురు పరంపరా వైభవానికి సజీవ సాక్ష్యం మధు శంకర శర్మ..



భారతీయ జ్ఞాన పరంపరకు, అనంతమైన వైదిక సంస్కృతికి జీవనాడి వేదం. సనాతన ధర్మ మూలాలను యుగయుగాలుగా పదిలంగా కాపాడుకుంటూ వస్తున్న పవిత్ర భూమి తెలంగాణలోని కరీంనగర్/జగిత్యాల ప్రాంతంలోని ధర్మపురి క్షేత్రం. దక్షిణ వాహినిగా సాగిపోయే పుణ్య గోదావరి నదీ తీరాన వెలసిన ఈ ప్రాచీన దివ్యక్షేత్రం అనాదిగా వేద విద్యకు, వైదిక సంప్రదాయాలకు, అపార శ్రౌత-స్మార్త పాండిత్యానికి ప్రసిద్ధి గాంచింది. ఒకనాడు ధర్మపురి గడప గడపనా వేదమంత్రాల ధ్వనులు ప్రతిధ్వనించేవి. క్రమపాఠీలు, జటాపాఠీలు, అంతే కాకుండా...వేదాలను అక్షరపొల్లు కూడా మారకుండా తరతరాలుగా మౌఖికంగా (నోటి ద్వారా) కాపాడుకుంటూ రావడానికి మన పూర్వీకులు, ఋషులు రూపొందించిన అత్యంత శాస్త్రీయమైన పఠన పద్ధతులైన ప్రకృతి, వికృతి పాఠాలు...అంటే ప్రకృతి పాఠాలైన సంహితా పాఠం, పద పాఠం, క్రమ పాఠం; వికృతి పాఠాలైన (అష్ట వికృతులు): జట, మాల, శిఖ, రేఖ, ధ్వజ, దండ, రథ, ఘన లో... ఆరితేరిన ఘనాపాఠీలు ఈ పుణ్యభూమిపై సంచరిస్తూ, దేశ స్వభావానికి వైదిక సౌరభాలను అద్దేవారు. అటువంటి మహోన్నత గురుపరంపరకు నేటి ఆధునిక కాలంలోనూ సజీవ ప్రతినిధిగా నిలిచి, గత కొన్ని దశాబ్దాలుగా వేదజ్యోతి ఆరిపోకుండా నిరంతరం వెలిగిస్తున్న అసమాన వేదపండితులు, విద్యాదాత మధు శంకర శర్మ. గురు పూర్ణిమ పవిత్ర పర్వ దినాన్ని పురస్కరించుకుని ధర్మపురి బ్రాహ్మణ సంఘ భవనంలో ఆయన శిష్యబృందం అత్యంత భక్తిప్రపత్తులతో నిర్వహించ తలపెట్టిన ఘన సత్కార కార్యక్రమం భారతీయ గురు-శిష్య సంప్రదాయ మహోన్నత వైభవానికి నిలువెత్తు నిదర్శనంగా నిలవబోతోంది.

మధు శంకర శర్మ కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదు; ఆయన ఒక నిశ్శబ్ద వేద ఉద్యమం. సంస్కృత భాషలో విశేష పాండిత్యాన్ని, వ్యాకరణ పటిమను సంతోషంగా స్వాగతించిన ఆయన, కృష్ణ యజుర్వేదంలో నిష్ణాతులై సమాజానికి దిశానిర్దేశం చేశారు. వృత్తిరీత్యా ప్రభుత్వ విద్యాశాఖలో సుదీర్ఘకాలం పాటు తెలుగు పండితునిగా సేవలందించి పదవీ విరమణ పొందినప్పటికీ, ఆయన అంతరాత్మ ఎల్లప్పుడూ వేద రక్షణ వైపే పరిగెత్తింది. బోధనను ఒక కేవల జీవనోపాధిగా కాకుండా పరమ పావనమైన ధర్మకార్యంగా భావించిన మహనీయుడు ఆయన. పగలు బడిలో విద్యార్థులకు భాషా సౌందర్యాన్ని నేర్పుతూనే, ఉదయ సాయంత్రాల వేళల్లో అమూల్యమైన సమయాన్ని వేదాధ్యయనానికి కేటాయించారు. పదవీ విరమణ అనంతరం కూడా విశ్రాంతికి దూరంగా ఉంటూ, వేదాలు, వైదిక కర్మకాండలు, శ్రౌత, స్మార్త సంప్రదాయాలలో వందలాది మంది విద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిద్దారు. గురువు అంటే కేవలం గ్రంథాలలోని అక్షరాలను వల్లె వేయించే ఉపాధ్యాయుడు కాదు, శిష్యుని జీవితానికి స్పష్టమైన దిశను, సంస్కారాన్ని నూరిపోసే దివ్య మార్గదర్శి అని ఆయన తన ప్రతి చర్య ద్వారా నిరూపించారు.

పూర్వం ధర్మపురి క్షేత్రంలో వేదాధ్యయనం కోసం నలుమూలల నుంచి వందలాది మంది వటువులు వచ్చేవారు. దేవాలయాల విగ్రహ ప్రతిష్ఠాపనలు, మహాయాగాలు, శతచండీయాగాలు, అతిరుద్ర మహాయాగాలు, సంప్రదాయ వైదిక సభలలో ధర్మపురి పండితుల మంత్రోచ్చారణ ముద్ర స్పష్టంగా కనిపించేది. అటువంటి ప్రాచీన పండితుల సాన్నిధ్యంలో, బాల్యం నుంచే క్రమశిక్షణతో పెరిగిన శర్మ, నాటి దిగ్గజ పండితుల వద్ద విద్యను అభ్యసించారు. శ్రౌత మార్గంలోని మర్మాలను, స్మార్త కర్మకాండలోని సూక్ష్మాలను సంపూర్ణంగా ఆకళింపు చేసుకున్నారు. ఆ మహనీయుల ఆశీస్సులు, సాన్నిధ్యం ఆయన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడమే కాక, ప్రాచీన గురుపరంపర పట్ల ఆయనలో చెరగని భక్తిశ్రద్ధలను, బాధ్యతాయుతమైన నిబద్ధతను నూరి పోశాయి.

కాలక్రమేణా ఆధునిక పోకడలు, సాంకేతిక విప్లవం, ఐటీ రంగాల ప్రభావం, ఆనాటి దిగ్గజ వేదపండితులు ఒక్కరొక్కరుగా కాలగర్భంలో కలిసి పోవడంతో ధర్మపురిలో వేద విద్యను బోధించే నాథుడే కరువయ్యే పరిస్థితి దాపురించింది. ప్రాచీన విద్యను రక్షించే పవిత్ర బాధ్యత కొద్దిమంది పండితుల భుజస్కంధాలపై పడింది. అటువంటి క్లిష్ట సమయంలో సడలని సంకల్పంతో వేద రక్షణ రథాన్ని ముందుండి నడిపించిన మహోన్నత వ్యక్తి మధు శంకర శర్మ. ఆయన కేవలం తాను వేద పండితుడిగా మిగిలి పోకుండా, తన వద్దకు వచ్చిన ప్రతి విద్యార్థికి విద్యతో పాటు సంస్కారాన్ని నూరి పోశారు, నూరి పోస్తూనే ఉన్నారు.

ఈ రోజు మధు శంకర శర్మ జ్ఞానదీపం నుంచి వెలిగిన దివ్య ప్రమిదలు దేశ విదేశాలలో భాసిల్లు తున్నాయి. ఆయన తీర్చిదిద్దిన వందలాది మంది శిష్యులు నేడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలతో పాటు, భారతదేశం లోని ఎన్నో ప్రసిద్ధ దేవాలయాలలో ప్రధాన అర్చకులుగా, వేదపండితులుగా, ఆగమశాస్త్ర నిపుణులుగా, శ్రౌత మార్గదర్శకులుగా సేవలందిస్తున్నారు. కొందరు శిష్యులు ఒకడుగు ముందుకు వేసి స్వతంత్రంగా వేద పాఠశాలలను స్థాపించి, ఉచితంగా వేద విద్యను తర్వాతి తరాలకు అందిస్తూ గురు ఋణాన్ని తీర్చు కుంటున్నారు. మరికొందరు అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా వంటి విదేశాలలోని హిందూ దేవాలయాలలో వేదమంత్రాలను పఠిస్తూ భారతీయ సనాతన ధర్మ పతాకాన్ని విశ్వవ్యాప్తంగా ఎగురవేస్తున్నారు. ఒక గురువు యొక్క అసలైన విజయం ఆయన కూడబెట్టిన భౌతిక సంపదలో లేదని, ఆయన సమాజానికి అందించిన ఉత్తమమైన శిష్యులలోనే ఉందనే జగత్సత్యానికి మధు శంకర శర్మ జీవితమే ఒక ప్రత్యక్ష ఉదాహరణ.

భారతీయ వైదిక సంస్కృతికి అత్యంత కీలకమైన పునాది గురు–శిష్య సంప్రదాయం. "గురుర్ బ్రహ్మ గురుర్ విష్ణుః గురుర్దేవో మహేశ్వరః" అంటూ గురువును సాక్షాత్ త్రిమూర్తుల స్వరూపంగా ఉపాసించే అద్భుత సంస్కృతి మనది. ఆషాఢ పౌర్ణమి నాటి గురుపూర్ణిమ పర్వదినాన వ్యాస భగవానుని స్మరించుకుంటూ, తమకు జ్ఞానాన్ని ప్రసాదించిన ప్రత్యక్ష గురువులను ఆరాధించడం యుగయుగాలుగా వస్తున్న పవిత్ర ఆచారం. నేటి ఆధునిక డిజిటల్ యుగంలో, సమాచారం వేలిముద్రల పై లభిస్తున్నప్పటికీ, సంస్కారాన్ని, అనుభవ జ్ఞానాన్ని అందించే ప్రత్యక్ష గురువు ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదు. మధు శంకర శర్మ శిష్యబృందం నిర్వహిస్తున్న ఈ మహా సత్కార కార్యక్రమం కేవలం ఒక వ్యక్తికి ఇచ్చే గౌరవం మాత్రమే కాదు; తరతరాలుగా వస్తున్న వేద విద్యకు, సనాతన సంస్కృతికి ప్రకటిస్తున్న మహోన్నత గౌరవ ప్రపత్తి. తమకు సన్మార్గం చూపించి, సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని, జీవనోపాధిని ప్రసాదించిన గురువుకు కృతజ్ఞతలు తెలుపుకోవడం శిష్యుల కనీస ధర్మంగా భావించి ఈ వేడుకను ఘనంగా నిర్వహిస్తున్నారు.

ధర్మపురి బ్రాహ్మణ సంఘ భవనంలో బుధవారం ఉదయం అత్యంత వైభవంగా జరగనున్న ఈ వేడుకలో శర్మకు మంగళ వాయిద్యాలు, వేదమంత్ర ఘోషల నడుమ పూర్ణకుంభ స్వాగతం పలకనున్నారు. శాలువాలు, స్వర్ణ సమర్పణలు, పుష్పమాలలు, జ్ఞాపికలు, సత్కార పత్ర సమర్పణ, వేద ఆశీర్వచనాలతో పాటు, శిష్యులు తమ గురువుతో కలిగిన అనుభూతులను నెమరువేసుకునే ప్రత్యేక ముఖాముఖి కార్యక్రమాలు రూపుదిద్దుకున్నాయి. తమ బాల్యంలో గురువు చూపించిన వాత్సల్యం, బోధనలో పాటించిన క్రమశిక్షణ, కష్టసమయాల్లో అందించిన ధైర్యం గురించిన శిష్యుల అనుభవాల పంచిక ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

ప్రస్తుత సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా విస్తరిస్తున్నప్పటికీ, సనాతన వేద విద్యను అభ్యసించే వారి సంఖ్య క్రమంగా తగ్గిపోతుండటం చింతించదగ్గ విషయం. వేదం అనేది కేవలం పూజలు, పునస్కారాల కోసం మాత్రమే పరిమితమైనది కాదు; అది విజ్ఞాన భాండాగారం, భారతీయ తత్త్వశాస్త్ర మూలాల సమాహారం. అటువంటి అమూల్యమైన వేద రాశిని కాపాడేందుకు జీవితాన్ని ధారపోసిన మధు శంకర శర్మ వంటి మహోన్నత గురువులను గౌరవించు కోవడం సమాజం యొక్క ప్రాథమిక సాంస్కృతిక బాధ్యత. గురుపూర్ణిమ వేళ జరుగుతున్న ఈ అపూర్వ సత్కార ఘట్టం, ధర్మపురి వేద వైభవ ప్రాశస్త్యాన్ని మరోసారి సమాజానికి చాటిచెప్పడమే కాకుండా, రాబోయే యువతరంలో గురుభక్తిని, వేదాధ్యయనం పట్ల మక్కువను పెంపొందించడానికి ఒక మహత్తర మార్గదర్శిగా నిలుస్తుందనటంలో ఎలాంటి సందేహం లేదు.

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్, 9440595494

# బ్రహ్మశ్రీ తంగిరాల రాజేంద్రప్రసాద్‌ను సత్కరించిన గుండు చందన పూర్ణచందర్..



**ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట**

వరంగల్ నగరంలో గల రంగశాయిపేట లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మశ్రీ తంగిరాల రాజేంద్రప్రసాద్ గారిచే నిర్వహించబడుతున్న శ్రీదేవి భాగవత పురాణ ప్రవచనముల కార్యక్రమంలో భక్తులంతా పాల్గొని ఆలకించాలని 42వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ కోరారు. మంగళవారం రోజున రంగశాయిపేట లోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రవచనాలు నిర్వహిస్తున్న బ్రహ్మశ్రీ తంగిరాల రాజేంద్రప్రసాద్ గారిని తాజా మాజీ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, ప్రవచనాలు బోధించడానికి రంగశాయిపేటకు విచ్చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ రంగశాయిపేటలోని భక్తులందరిలో ఆధ్యాత్మిక చింతన పెంపొందించాలన్న సంకల్పంతో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ వెళిదే ప్రదీప్ శర్మ, ఆలయ చైర్మన్ ముత్తినేని రామమూర్తి ల ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ తంగిరాల రాజేంద్రప్రసాద్ గారిచే శ్రీదేవి భాగవత పురాణ ప్రవచనాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. ఈ ప్రవచనాలు 26వ తేదీ ఆదివారం రోజు నుండి 1వ తేదీ శనివారం రోజు వరకు ప్రతిరోజు సాయంత్రం 5:00 గంటల నుండి 7:30 గంటల వరకు బోధిస్తున్నారని తెలిపారు. కావున భక్తులంతా ఈ ప్రవచనాల కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేద బ్రాహ్మణులు శ్రీ వెళిదే ప్రభాకర శాస్త్రి, ఆలయ అర్చకులు గంగు రాజేందర్ శర్మ, రామాలయం ధర్మకర్త ఆవునూరి కుమార్, మేరవాడ శివాలయం ధర్మకర్త పాలకుర్తి సుమన్ గౌడ్, ఈగ విజయలక్ష్మి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జ్వాలామాలిని అలంకరణలో భద్రకాళి అమ్మవారు..



**ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట**

వరంగల్ మహాన గరంలోని శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు 14వ రోజుకు చేరుకున్నాయి. మంగళవారం ఉదయం గం|| 05-00లకు నిత్యాహ్నికం పూర్తిచేసిన పిమ్మట తిథి మండల దేవతా యజనంలో భాగంగా కాళీ క్రమాన్ననుసరించి అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని ముద్రా గాను షోడశీ క్రమాన్ననుసరించి జ్ఞానశక్తిని జ్వాలామాలినీ గాను అలంకరించి పూజారాధనలు జరిపారు.

మంగళవారం శ్రీ లక్ష్మీ శ్రీని వాస సేవా సమితి, మహ బూబాబాద్ శ్రీ జి.కె. రెడ్డి ఆధ్వర్యంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి శ్రీమతి రామల సునీత గారికి తమ సేవా సమితి సభ్యులు సుమారు 11 క్వింటాళ్ళ కూరగాయలు అమ్మవారికి సమర్పించారు. బుధవారం తెల్లవారుజామున గం|| 03-00ల నుండి నిత్యా హిరం నిర్వర్తింపుడిన అనంతరం అమ్మవారికి పలువిధములైన కూర గాయలు, పండ్లతో శాకంభరీ అలంకారము ప్రారంభ మగును. ఇట్టి అలంకారము ఉదయం గం|| 09-00ల వరకు జరుగును, అలం కారము జరుపుచున్న సందర్భములో భక్తులు అమ్మవారిని దర్శించు కొనుట వీలుపడదు. భక్తుల సౌకర్యార్థం సర్వ దర్శనముతో పాటు విశిష్ట దర్శనం అతిశీఘ్రదర్శనం. ధర్మదర్శనం క్యూలైన్లు యధాపూర్వం ఏర్పాటు చేయడమైనది. బుధవారం రోజున ఉదయం 09-00 గంటల నుండి మాత్రమే భక్తులకు శ్రీ భద్రకాళి అమ్మవారి శాకంభరీ విశ్వ రూప దర్శనం ప్రారంభమై రాత్రి వరకు ఉండును. ఈ సందర్భంగా భక్తుల రాకను పురస్కరించుకొని చేయ వలసిన భద్రతా తదితర ఏర్పాట్లు ప్రభుత్వ శాఖల నుండి జరుపబడ్డాయి.

# సిద్ధి అంజమ్మకు న్యాయం చేయడంలో నిర్లక్ష్యం వహించిన జిల్లా ఉన్నతాధికారులను కఠినంగా శిక్షించాలి..

## బాధిత విద్యార్థికి మద్దతుగా నిలిచిన బీసీ సంఘాలు



**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మంచిర్యాల,జిల్లావిద్యాశాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్య ధోరణి కారణంగా అనేక బాధలు పడిన విద్యార్థిని సిద్ధి అంజమ్మకు ఎట్టకేలకు న్యాయం దక్కిందని బీసీ సంఘాల నాయకులు హర్షం వ్యక్తపరిచారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పూలే భవన్లో బాధిత విద్యార్థిని తో కలిసి వారు సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది జూన్ నెలలో జరిగిన టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలకు దండేపల్లి మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని సిద్ధి అంజమ్మ హాజరైనప్పటికీ, గైర్హాజరయిందని పేర్కొంటూ ఆ అమ్మాయిని పరీక్షలో ఫెయిల్ చేశారని వారు తెలిపారు. నేను పరీక్షకు హాజరయ్యాను, నేను రాసిన జవాబు పత్రం ఏమైందో తేల్చాలంటూ ఆమె ఉన్నతాధికారులను కలిసి మొరపెట్టుకున్నా ఎవరూ ఆమె గోడు వినలేదని వారు తెలిపారు. న్యాయం కోసం ఆశ వదలకుండా పోరాడిన ఆ యువతి రామగుండం పోలీస్ కమిషనర్ కి ఫిర్యాదు చేసింది. ఆ పిదప రాష్ట్ర రాజధానికి చేరి, రాష్ట్ర పరీక్షల విభాగం సంచాలకులను కలిసి ఫిర్యాదు చేయడంతో అసలు నిజం తేలిందని సిద్ధి అంజమ్మ పరీక్ష రాసింది నిజమేనని తేలడంతో సదరు జవాబు పత్రాన్ని సంపాదించిన ఉన్నతాధికారులు సదరు పేపరును దిద్ది ఉత్తీర్ణత మార్కులు వేసి, అంజమ్మ ఉత్తీర్ణురాలైనట్టుగా ప్రకటించారని వారు పేర్కొన్నారు. విద్యార్థి సంఘ నాయకులు,పాత్రికేయ మిత్రులు మానవత్వంతో అండగా నిలిచిన కారణంగానే సిద్ధి అంజమ్మ పోరాటం చేయగలిగిందని సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ మేధావుల ఫోరం జిల్లా కోఆర్డినేటర్ శ్రీరామోజు కొండయ్య, బాధిత విద్యార్థిని సిద్ధి అంజమ్మ, ఆమె తల్లి పాల్గొన్నారు.

# మెరుగైన విద్యుత్ సరఫరాకై కొత్త పరికరం ప్రారంభం



**యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలోని కొడిచర్ల గ్రామంలో మంగళవారం రోజున కోడిచర్ల పిడర్ పై కొత్త విసిబి ప్రారంభించారు మెరుగైన విద్యుత్ సరఫరా కొరకు కొత్త పరికరాన్ని ఏర్పాటు చేశారు పోతంగల్ సెక్షన్ పరిధిలోని 33/11 కె.వి కల్లూర్ సబ్ స్టేషన్ లో కోడిచెర్ల పిడర్ పై కొత్త విసిబిని బోధన్ డి.ఐ.ఎం.డి ముక్తార్ చార్జ్ చేశారు ఈ కొత్త విసిబి ఏర్పాటుతో కొడిచర్ల పీడర్లో విద్యుత్ సరఫరా మరింత మెరుగుగా ఉంటుందని విద్యుత్ సాంకేతిక సమస్యలు తీరుతాయని విద్యుత్ అంతరాయం నివారించవచ్చు అని డి ఐ ఎం డి ముక్తార్ చెప్పారు ఈ సందర్భంగా ఆయన వెంట ఏ డి ఈ నవీన్ ఏ ఈ రాజేష్ సిబ్బంది పాల్గొన్నారు..

# తెలుగు సాహితీ వనం సంస్థ ఆధ్వర్యంలో కథా పురస్కారం అందుకున్న రచయిత్రి రత్న జానకి..



**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి తెలుగు సాహితీ వనం నిర్వహించిన కథల పోటీలో నా కథ ఎంపిక కావడం,ఆ కథకు నగదు బహుమతితో పాటు కథా పురస్కారం లభించడం ఆనందదాయకమని రచ యిత్రి రత్న జానకి తెలి పారు. తెలుగు సాహితీ వనం సంస్థ 9 వ వార్షికోత్సవ సభను ఈనెల 26 న హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించి, పురస్కారాలు అందచేసారు. అతిథులుగా తెలంగాణ భాషా సాంస్కృతిక సంచాలకులు,ఐఎస్ అధికారి డా.ఏనుగు నర సింహారెడ్డి డా.అంపశయ్య నవీన్ డా.పెద్దింటి అశోక్, డా.ఎస్ చంద్రయ్య, విచ్చే సారు వీరికి నా సంపుటీలను అందచేయడం జరిగిందని స్త్రీ వాద రచయిత్రి ఓల్గా టివి సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్ సీనియర్ జర్నలిస్టు సత్యాజీ తోట అరుణ తంగెళ్ళ శ్రీదేవి తెలుగు సాహితీ వనం సంస్థ అధ్యక్షురాలు శాంతికృష్ణ చేతులమీదుగా సన్మానం పొందడం అత్యంత ఆనం దాన్ని కలిగించిందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. తెలుగుసాహితీ వనం సంస్థ అధ్యక్షురాలు శాంతికృష్ణ కు హృదయ పూర్వక ధన్య వాదాలు తెలియజేశారు.

# రంగసాయిపేట శ్రీ భీరన్న స్వామి హుండీ లెక్కింపు



**ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట**

వరంగల్ నగరంలోని రంగసాయిపేటలో జరిగిన తొలి ఏకాదశి పండుగ రోజున జరిగిన శ్రీ భీరన్న స్వామి బోనాల పండుగ రోజున ఆలయంలో భక్తులు వేసిన కానుకలు ఈరోజు కమిటీ సభ్యులు అందరూ కలిసి ఉండి లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు హుండీలో భక్తులు వేసిన కానుకలు 6500 వచ్చాయని కమిటీ తెలిపారు , ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మండల సీతారాములు అధ్యక్షులు మండల హరీష్ ఉపాధ్యక్షులు మండల ప్రభాకర్ మండల రాములు ప్రధాన కార్యదర్శి జింక రమేష్ సహాయ కార్యదర్శి కంచ మల్లయ్య కోశాధికారి మండల రాంబాబు,గౌడ నరేష్ జింక కుమారస్వామి కమిటీ సభ్యులు ఆలయ పూజారి మండల యాదగిరి కులస్తులు తదితరులు పాల్గొన్నారు

# తల్లిపాలే శ్రీరామరక్ష



చాలామంది బాలింతలు శిశువుకు తల్లిపాలను కాకుండా సీసాపాలు పడుతుంటారు. కనీసం బిడ్డకు పట్టే పాలప్యాకెట్‌పై గడువు తేదీనైనా చూడకుండా గుడ్డిగా కొనేస్తున్నారు. ఇటీవలి కాలంలో అంతర్జాతీయంగా ప్రముఖ ఫుడ్ సంస్థ అయిన 'నెస్లే' తమ బేబీ ఫార్ములా ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించడం కలకలం రేపింది. ఈ ఉత్పత్తుల్లో ప్రమాదకరమైన బ్యాక్టీరియల్ టాక్సిన్ ఉందన్న అనుమానంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ వార్తలపై నెస్లే ఇండియా స్పందిస్తూ.. భారత్‌లో విక్రయించే తమ ఉత్పత్తులన్నీ స్థానికంగా తయారైనవేనని, విదేశాల్లో రీకాల్ చేసిన బ్యాచ్‌లతో ఇక్కడి ఉత్పత్తులకు సంబంధం లేదని స్పష్టం చేసింది. ఇక్కడి ఉత్పత్తులు ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని భరోసా ఇచ్చింది. ఏది ఏమైనా సీసా పాలు బిడ్డ ప్రాణానికి హానికరమని వైద్య నిపుణులు హెచ్చరిస్తుండటం గమనార్హం. శిశువు ఆరోగ్యాన్ని ఇబ్బందుల్లోకి నెట్టే ప్యాకెట్ పాలపై పలువురు వైద్యులు స్పందిస్తూ.. 'ప్యాకెట్ పాలలో చేరిన 'సెరూలైడ్' అనే టాక్సిన్ ఎంత వేడి చేసి మరిగించినా నాశనం కాదు. ఇది నేరుగా శిశువుల కణాల్లోని శక్తి కేంద్రాలైన మైటోకాండ్రియాను దెబ్బతీస్తుంది. దీంతో పాలు తాగిన 30 నిమిషాలకు వాంతులు, విరేచనాలు, తీవ్రమైన కడుపు నొప్పి వంటి లక్షణాలతో చిన్నారులు ఇబ్బందిపడతారు. ఎరువులు, పారిశ్రామిక వ్యర్థాల వల్ల నేల, నీరు కలుషితమై.. పశువుల ద్వారా పాలల్లోకి ఆర్సెనిక్, కాడ్మియం, సీసం వంటి భారలోహాలు చేరుతున్నాయి. ప్యాకేజింగ్ సమయంలో కలిసే 'ఫరెవర్ కెమికల్స్' కూడా శిశువుల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. ఫార్ములా పాలు వాడేవారు గడువు తేదీతోపాటు ప్యాకేజింగ్ నాణ్యతనూ తనిఖీ చేయాలి. కలిపిన పాలను ఎక్కువసేపు నిల్వ ఉంచకుండా వెంటనే వాడాలి. బిడ్డలో ఏవైనా అనారోగ్య లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి' అని సూచిస్తున్నారు. శిశువు మెదడు 85-90 మొదటి రెండేళ్లలోనే అభివృద్ధి చెందుతుంది. ఈ కీలక సమయంలో కలుషితమైన కృత్రిమ పాలను ఇవ్వడం కంటే, అత్యంత సురక్షితమైన తల్లిపాలను ఇవ్వడం ఎంతో అవసరం. ప్రకృతి సిద్ధమైన తల్లిపాలు బిడ్డను రసాయనాలు, బ్యాక్టీరియా నుంచి రక్షిస్తాయి. శిశువు ఎదుగుదలకు ఎంతగానో తోడ్పాటునందిస్తాయి.

# నోటి అల్సర్లకు ఇంట్లోనే చెక్!



ప్రస్తుతం చాలామంది మహిళల్లో నోటి అల్సర్లు కనిపిస్తున్నాయి. ఒత్తిడి, నిద్రలేమి, విటమిన్ లోపంతోపాటు నెలసరి సందర్భంగా హార్మోన్లలో మార్పుల వల్ల ఈ సమస్య ఎక్కువగా వస్తున్నది. కారణాలు ఏవైనా.. నోటి అల్సర్లతో తీవ్రమైన నొప్పితోపాటు నీరు తాగడానికీ ఇబ్బంది పడాల్సి వస్తుంది. అయితే, ఈ సమస్యకు అల్లోపతి మందులకు బదులుగా.. వంటింటి చిట్కాలతోనే పరిష్కారం చూపొచ్చని నిపుణులు చెబుతున్నారు.

నోటి అల్సర్లను తగ్గించడంలో తేనె సమర్థంగా పనిచేస్తుంది. ఇందులో యాంటి మైక్రోబియల్ గుణాలు అధికం.

అల్సర్లను కలిగించే బ్యాక్టీరియాను ఇట్టే నిర్మూలిస్తుంది. కాబట్టి, సమస్య ఎక్కువగా ఉన్నచోట కొద్దిగా తేనె రాస్తే .. మంచి ఫలితం కనిపిస్తుంది. తేనెకు చిటికెడు పసుపు కలిపితే.. త్వరిత ఉపశమనం కలుగుతుంది. అల్సర్లను తగ్గించే శక్తి లవంగాలకు ఉన్నదని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. లవంగాలను నమిలినా, సమస్య ఉన్న చోట లవంగాల నూనెను అప్లయి చేసినా.. అల్సర్లు తగ్గుతాయని అంటున్నారు. తులసి ఆకుల్లో యాంటి ఇన్‌ఫ్లమేటరీ, యాంటి బ్యాక్టీరియల్, యాంటి ఆక్సిడెంట్‌తోపాటు ఇమ్యునో మాడ్యులేటరీ లక్షణాలు పుష్కలంగా లభిస్తాయి. అలర్జీలతోపాటు వివిధ నోటి రుగ్మతలను తగ్గించడంలోనూ తులసి ఆకులు ముందుంటాయి. రోజుకు నాలుగైదుసార్లు కొన్ని తులసి ఆకులను నమలడం వల్ల.. నోటి అల్సర్లకు చెక్ పెట్టొచ్చు.

నోటి పుండ్లు ఉన్న ప్రాంతంలో కొద్దిగా కొబ్బరినూనె రాస్తే.. మంచి ఉపశమనం కలుగుతుంది. ఎండుకొబ్బరి ముక్కలను నమిలినా అల్సర్లు తగ్గుముఖం పడుతాయి. నోటి అల్సర్లు ఎక్కువగా బాధిస్తే.. పచ్చి కొబ్బరినీళ్లను తరచుగా తీసుకోవాలి. దీనివల్ల శరీరంలోని వేడి తగ్గి.. అల్సర్లు కూడా దూరమవుతాయి.

# రాగులతో లడ్డూలను ఇలా తయారు చేసి తినండి..



ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెరగడంతో ఇప్పుడు చాలా మంది చిరు ధాన్యాలను తినడం ప్రారంభించారు. కానీ ఒకప్పుడు మన పూర్వీకులు వీటినే ప్రధాన ఆహారంగా తినేవారు. అందుకనే వారు అన్ని ఏళ్ల పాటు ఆరోగ్యంగా బతికేవారు. వృద్ధాప్యంలోనూ ఎలాంటి వ్యాధులు వచ్చేవి కావు. శారీరకంగా చాలా దృఢంగా, యాక్టివ్‌గా ఉండేవారు. అయితే చిరు ధాన్యాల్లో రాగులు ముఖ్యపాత్ర పోషిస్తాయి. ఇవి అందరికీ అందుబాటులో ఉంటాయి. రాగులతో అనేక రకాల వంటకాలను తయారు చేయవచ్చు. మన దేశంలో ఎంతో పూర్వ కాలం నుంచే రాగులను తింటున్నారు. రాగులతో పిండి తయారు చేసి దాంతో పలు వంటకాలను వండుతుంటారు. ఈ క్రమంలోనే రాగులకు చెందిన వంటకాల్లో రాగి లడ్డూలు ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. వీటిని రోజుకు ఒకటి తింటే

## రోజూ ఒకటి తింటే ఎన్నో లాభాలు..!

చాలు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

ఎముకల దృఢత్వానికి..: రాగుల్లో క్యాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. వయస్సు మీద పడిన తరువాత ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల సంబంధిత సమస్యలు రాకుండా చూస్తుంది. ముఖ్యంగా చిన్నారులకు రాగులు ఎంతో మేలు చేస్తాయి. వారిలో ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. పోషకాహార లోపాన్ని తగ్గించవచ్చు. రాగుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. దీని వల్ల మలబద్ధకం సైతం తగ్గుతుంది. కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువు తగ్గాలనుకుంటున్న వారు రాగులను రోజూ ఏదో ఒక రూపంలో తింటే మేలు జరుగుతుంది. రాగులను లడ్డూల రూపంలో రోజూ తినడం చాలా సులభమైన పద్ధతిగా చెప్పవచ్చు.

రక్తహీనతకు..: రాగులు డయాబెటిస్ ఉన్నవారికి కూడా ఎంతో మేలు చేస్తాయి. వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే రక్తంలో షుగర్ లెవల్స్ వెంటనే పెరగవు. పైగా వీటిల్లో ఉండే ఫైబర్ వల్ల షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. అందువల్ల డయాబెటిస్ ఉన్నవారు సైతం రాగులను తినవచ్చు. అయితే డయాబెటిస్ ఉన్నవారు రాగి లడ్డూలను తినాలనుకుంటే వాటిని బెల్లంతో తయారు చేసి తింటే మంచిది. లేదంటే ప్రయోజనాలు లభించవు. ఇక రాగుల్లో ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయం చేస్తుంది. అందువల్ల రాగి లడ్డూలను తింటుంటే రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. రాగులను ఆహారంలో భాగం చేసుకుంటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

ఇలా తయారు చేయండి..: రాగి పిండితో ఇతర వంటకాలను చేయడం రోజూ కష్టంతో కూడుకున్న పని. కానీ లడ్డూలను ఒకసారి చేసి పెట్టుకుంటే రోజూ ఒకటి చొప్పున తినవచ్చు. దీంతో రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం పొందవచ్చు.

రాగి లడ్డూలను తయారు చేసేందుకు గాను రాగి పిండిని తీసుకుని ముందుగా దాన్ని పెనంపై వేయించాలి. తరువాత అందులో యాలకుల పొడి కలిపి పెట్టుకోవాలి. అనంతరం బెల్లం పాకం పట్టి ముందు సిద్ధం చేసుకు న్న రాగి పిండిలో వేసి కలపాలి. అందులోనే కాస్త నెయ్యిని మరిగించి కలపాలి. ఈ పిండిని లడ్డూల్లా తయారు చేసి నిల్వ చేయాలి. ఈ లడ్డూలను రోజుకు ఒకటి చొప్పున తినవచ్చు. అయితే బాదంపప్పు, ఖర్జూరాలు, గుమ్మడికాయ విత్తనాలు వంటి డ్రై ఫ్రూట్స్‌ను కూడా ఈ లడ్డూల్లో కలపవచ్చు. దీంతో మరిన్ని పోషకాలు లభిస్తాయి. ఇంకా ఎక్కువ లాభాలు కలుగుతాయి. ఇలా రాగి లడ్డూలను తయారు చేసి తింటే ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు.

# ఊబకాయానికి సూది పొడుద్దాం



ఊబకాయం, షుగర్ వ్యాధులు.. ఇవి ప్రపంచాన్ని పీడిస్తున్న స్లోపాయిజన్ లాంటి జబ్బులు. ఇవి మనిషి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా ఊబకాయం అనేది పలు రకాల అనారోగ్య సమస్యలకు కారణమవుతున్నది. అతి బరువుతో రోగి సులభంగా కదలలేడు. తన పని తాను చేసుకోలేక అవస్థపడుతుంటాడు. చిన్నపనికి కూడా ఆయాసపడటం, నీరసించిపోవడం.. ఇలా, బతుకంతా భారంగా సాగుతుంటుంది. ఊబకాయం అక్కడితో వదిలిపెట్టదు. గుండెను ప్రమాదంలోకి నెడుతుంది, రక్తపోటును పెంచుతుంది. మరెన్నో వ్యాధులకు కారణమవుతుంది. రోగి బరువు తగ్గించగలిగితే అటు ఊబకాయాన్ని, ఇటు డయాబెటిస్ వ్యాధినీ నియంత్రించవచ్చు. అందుకోసం జీవన శైలి, ఆహారపు అలవాట్లను మార్చుకోవడంతోపాటు వైద్యుల పర్యవేక్షణలో కొన్ని రకాల సూదిమందులు తీసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి. అసలు ఊబకాయం రావడానికి గల ప్రధాన కారణాలేంటి? దానిని నివారించేందుకు అందుబాటులో ఉన్న చికిత్సా పద్ధతులు, ఇంజెక్షన్లు ఏంటి? వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, దుష్ప్రభావాలు తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.

ఊబకాయ సమస్యకు మారుతున్న జీవన విధానమే ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ముఖ్యంగా యాంత్రిక జీవనానికి అలవాటు పడిన ప్రజల్లో శారీరక శ్రమ తగ్గింది. గంటల తరబడి ఒకే చోట కూర్చోవడం, బటన్‌లు నొక్కుతూ, స్క్రీన్‌లను టచ్ చేస్తూ పనులు చేయడం, నడక పూర్తిగా తగ్గడం ఇలా మనుషులకు శారీరక శ్రమ లేకుండా పోయింది. దీనికి ఆహారపు అలవాట్లు సైతం తోడయ్యాయి. ఫాస్ట్‌ఫుడ్‌లు, బర్గర్లు, వేపుళ్లు, బేకరీ ఫుడ్, మాంసాహారం ఇవన్నీ ఊబకాయానికి దారితీస్తున్నాయి. సాంప్రదాయక వంటకాలు తగ్గిపోయాయి. జంక్‌ఫుడ్ తీసుకోవడం విపరీతంగా పెరిగిపోయింది. ఫలితంగా పట్టణాల్లో ఊబకాయ సమస్య నానాటికీ పెరిగిపోతున్నది. అంతేకాకుండా, ఆహార నియమాలు పాటించకపోవడం అంటే సమయానికి ఆహారం తీసుకోకపోవడం కూడా ఊబకాయానికి మరో కారణమని చెప్పవచ్చు.

ఊబకాయంతో వచ్చే ముప్పులు: మధుమేహం, గుండెపోటు, అధిక రక్తపోటు, మోకాళ్ల నొప్పులు, ఉబ్బసం (ఆయాసం), తీసుకోవాల్సిన జాగ్రత్తలు.

ఊబకాయం నుంచి విముక్తి పొందాలంటే ముఖ్యంగా జీవన విధానాన్ని మార్చుకోవాలి. ప్రతిరోజూ తప్పనిసరిగా కనీసం అరగంట పాటు వ్యాయామం, వీలైనంతగా నడవడం, యోగాసనాలు చేయడం, మాంసాహారాన్ని తగ్గించడం, కొవ్వు పదార్థాలు, తీపి పదార్థాలకు దూరంగా ఉండటం లాంటివి పాటించాలి. ఎక్కువగా పండ్లు, పండ్ల రసాలు, ఆకు కూరలు, శాకాహారం తీసుకోవడం ఉత్తమం. సాఫ్ట్‌వేర్ కంపెనీలు, ఇతర కార్యాలయాల్లో కంప్యూటర్లపై పనిచేసే ఉద్యోగులు గంటకు కనీసం ఒక్కసారైనా లేచి.. పది అడుగులు వేసి, మళ్లీ పని చేసుకోవాలి. ఊబకాయంతో పాటు షుగర్ వ్యాధితో బాధపడే రోగులు ఈ నియమాలు పాటిస్తూనే అందుబాటులో ఉన్న చికిత్స తీసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి.

ఇంజెక్షన్ వైద్యం: ఇటీవలి కాలంలో బరువు తగ్గడానికి, షుగర్ నియంత్రణకు కొత్త తరహా ఇంజెక్షన్లు అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం వీటిపై ప్రజల్లో ఆసక్తి బాగా పెరుగుతున్నది. ముఖ్యంగా జీఎల్‌పీ-1 ఎనలాగ్, ఇతర మందులకు డిమాండ్ పెరుగుతున్నది. కానీ, వీటిని వైద్యుల సూచన మేరకు, వారి పర్యవేక్షణలో మాత్రమే వాడాల్సి ఉంటుంది. లేకపోతే లేనిపోని దుష్ప్రభావాలకు గురయ్యే ప్రమాదం ఉంది.

ఎలా పనిచేస్తాయంటే..: జీఎల్‌పీ-1 రిసెప్టర్ అగొనిస్ట్స్ అనే ఔషధ వర్గానికి చెందిన ఈ మందులను మొదటగా డయాబెట్స్ మెల్లిటస్ చికిత్స కోసం అభివృద్ధి చేశారు. ఆ తరువాత ఈ ఔషధాలు బరువు తగ్గించడంలో కూడా ఉపయోగకరమని శాస్త్రీయ అధ్యయనాలు నిరూపించాయి. ఈ మందుల వల్ల ఫుడ్ ఇన్‌టేక్ తగ్గుతుంది. అంటే ఆహారం తీసుకునే మోతాదు తగ్గుతుంది. దీంతో ఆటోమెటిక్‌గా బరువు తగ్గడమే కాకుండా షుగర్ వ్యాధి కూడా నియంత్రణలోకి వస్తుంది. ఈ ఇంజెక్షన్లు ఎలా పనిచేస్తాయంటే..

ఆకలిని తగ్గిస్తాయి: తకువ ఆహారంతోనే తృప్తి కలిగేలా చేస్తాయి. ఆహారం జీర్ణమయ్యే వేగాన్ని తగ్గిస్తాయి. రక్తంలో చకెర స్థాయిని నియంత్రిస్తాయి దీంతో రోజువారీ క్యాలరీ ఇన్‌టేక్ తగ్గి, బరువు క్రమంగా తగ్గుతుంది. ఎవరికి అవసరం?

ఊబకాయం, అధిక బరువు, షుగర్ వ్యాధి ఉన్నవారికి, జీవన శైలి, ఆహారపు అలవాట్లు మార్చుకున్నా ఫలితం లేని వారికి జీఎల్‌పీ-1 ఎనలాగ్ మందులు బాగా పనిచేస్తాయి. అయితే డాక్టర్ల సూచన మేరకు వీటిని వాడాలి. అందరికీ ఈ మందుల అవసరం ఉండదు.

అపోహలు-వాస్తవాలు: ఈ ఇంజెక్షన్ల వల్ల ప్యాంక్రియాటైటిస్ సమస్య వస్తుందని కొందరిలో ఒక అపోహ ఉంది. కానీ, అది వాస్తవం కాదు. ఇప్పటివరకు జరిగిన శాస్త్రీయ అధ్యయనాల్లో ఈ మందులు వాడిన వారిలో ప్యాంక్రియాటైటిస్ ప్రమాదం పెరిగిందని నిర్ధారణ కాలేదు. అయితే ఇదివరకే ప్యాంక్రియాటైటిస్ నేపథ్యం ఉన్నవారు మాత్రం జాగ్రత్తగా ఉండాలి. అంతేకాకుండా ఈ మందుల వల్ల కళ్ల సమస్యలు, ముఖ్యంగా డయాబెటిక్ రెటినోపతి సమస్యలు పెరుగుతాయనేది మరో అనుమానం. కానీ, అది వాస్తవం కాదు. ఈ మందులు నేరుగా కళ్లను దెబ్బతీయవు. అయితే దీర్ఘకాలంగా అధిక స్థాయిలో షుగర్ ఉన్నవారిలో, చక్కెర స్థాయిలు ఒకసారిగా తగ్గినప్పుడు రెటినోపతిలో మార్పులు కనిపించవచ్చు. అది కూడా తాతాలికమే. అందుకని చెక్కర స్థాయులు నియంత్రణలో ఉండేలా చూసుకుంటూ, క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేసుకోవడం అవసరం.

ఈ మందులు సురక్షితమేనా?: బరువును తగ్గించే ఇంజెక్షన్లు ఎంతవరకు సుక్షితమనేది చాలామందిలో ఉన్న ప్రశ్న. అయితే, ఏదైన ఔషధాన్ని వైద్యుడి పర్యవేక్షణలో సరైన మోతాదులో వాడితేనే అది సురక్షితం. అలా కాకుండా సొంత నిర్ణయాలతో ఔషధాలు తీసుకుంటే.. అవి ప్రాణాపాయస్థితికి తీసుకెళ్లే ప్రమాదం ఉంటుంది.

దుష్ప్రభావాలు: కొంతమందిలో వికారం. వాంతులు. ఆమ్లత్వం. మలబద్ధకం వంటి సమస్యలు మొదట్లో కనిపించవచ్చు. చాలా సందర్భాల్లో ఇవి తాతాలికమే అని చెప్పవచ్చు.

హెచ్చరిక: బరువు తగ్గించేందుకు వాడే ఈ ఇంజెక్షన్లు కాస్మోటిక్ చికిత్స కాదు. వైద్యుల సలహా లేకుండా ఫార్మసీ నుంచి నేరుగా తీసుకోవడం లేదా ఇతరుల సూచనలతో వాడటం ఆరోగ్యానికి హానికరం. అంతేకాకుండా ఈ ఇంజెక్షన్లు తీసుకున్నంత మాత్రాన బరువు తగ్గడం అనేది సాధ్యం కాదు. జీవనశైలి, ఆహారపు అలవాట్లు మార్చుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా సరైన ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ ఈ మందులు వాడినప్పుడే సత్ఫలితాలు కలుగుతాయి. ప్రపంచవ్యాప్తంగా 2.1 బిలియన్ మంది ఊబకాయంతో బాధపడుతున్నారు. మన దేశంలో వీరి సంఖ్య 30 మిలియన్లకు పైమాటే అని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. అంతేకాదు, ఊబకాయులు అధికంగా ఉన్న దేశాల్లో భారత్ మూడోస్థానంలో ఉంది. ఇక మన హైదరాబాద్ నగర జనాభాలో దాదాపు 20 శాతం మంది అధిక బరువుతో సతమతం అవుతున్నారని పలు వైద్య, ఆరోగ్య గణాంకాలు చెబుతున్నాయి.



# న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి వినతి పత్రం అందజేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గంలో పెండింగ్‌లో ఉన్న కీలక రహదారి అభివృద్ధి పనులకు ఆమోదం తెలపడం తో పాటు జాతీయ రహదారిపై అసం పూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయా లని కోరుతూ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘన్ పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి మంగళవారం కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని న్యూఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రా లు సమర్పించారు. ఈ సంద ర్భంగా హనుమకొండ జిల్లాలో ని కరుణాపురం నుండి పెద్ద పెండ్యాల, నర్సింగరావు పల్లి, ఎలుకుర్తి, ధర్మసాగర్ మండల హెడ్‌క్వార్టర్, దేవునూర్, సోమ దేవరపల్లి, దామెర, ఎల్కతుర్తి మండల హెడ్‌క్వార్టర్ వరకు ఉన్న రోడ్డును విస్తరించి బలోపేతం చేయాల్సిన అవసరాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా ఈ రోడ్డు హైదరాబాద్ నుండి కరీంనగర్, సిద్ధి పేటకు వెళ్లే వాహనాలు వరంగల్ వెళ్లే అవసరం లేకుండా 163, 563 జాతీయ రహదారులను అనుసంధానించే కీలక మార్గమని, వేలాది మంది ప్రజలు, రైతులు, విద్యార్థులు, వ్యాపార వర్గాలు నిత్యం వినియోగిస్తున్నారని వివరిం చారు. పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా ఈ రహదారిని అభివృద్ధి చేయడం అత్యవస రమని పేర్కొన్నారు. అలాగే యాదాద్రి--వరంగల్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్- 163) నాలుగు లైన్ల విస్తరణ సమయంలో పలు గ్రామాల్లో నిర్మించిన సర్వీస్ రోడ్ల మధ్య మిగిలిపోయిన లింకులను పూర్తి చేయాలని కోరారు. నిడిగొండ, రఘునాథ పల్లి, చాగల్, ఘన్‌పూర్ స్టేషన్, చిన్నపెండ్యాల, కరుణాపురం గ్రామాల పరిధిలో సర్వీస్ రోడ్లు ఉన్నప్పటికీ వాటి మధ్య అనుసంధానం లేకపోవడంతో స్థానిక ప్రజలు ప్రధాన రహదారి నే వినియోగించాల్సి వస్తోందని తెలిపారు. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలతో పాటు ప్రమాదాల ముప్పు కూడా పెరుగుతోందని వివరించారు. అవసరమైన భూమి ఇప్పటికే సేకరించిన నేపథ్యంలో మిగిలిన లింకుల నిర్మాణానికి వెంటనే



ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

అదేవిధంగా కేంద్ర రోడ్డు మరియు మౌలిక సదుపాయాల నిధి (సీఆర్ఐఎఫ్) 2025--26 కింద తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన అదనపు రహదారి అభివృద్ధి పనులకు ఆమోదం తెలపాలని కోరారు. నర్సంపేట--నందిగామ రహ దారి విస్తరణ, భట్టుపల్లి-- హంటర్ రోడ్ మార్గ అభివృద్ధి పనులు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉ ంటాయని వివరించారు. ఈ ప్రాజెక్టులు అమలైతే గ్రామీణ ప్రాంతాల అనుసంధానం మెరుగుపడటంతో పాటు వ్యవసాయ, వాణిజ్య, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ ప్రజల దీర్ఘకాలిక అవసరా లకు సంబంధించిన ఈ ప్రతిపాదనలను సానుకూ లంగా పరిశీలించి త్వరితగతిన ఆమోదం తెలపాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. వినతులను సానుకూలంగా పరిశీలిస్తామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.

# మార్కెట్లో రోడ్లపై వీధి వ్యాపారులు ట్రాఫిక్‌కి అంతరాయం : మున్సిపల్ కమిషనర్

**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణ మున్సిపల్ పరిధిలోని కూరగాయల మార్కెట్లో మంగళవారం వీధి వ్యాపారులు రోడ్లపై కూర్చుండి ట్రాఫిక్‌కి అంతరాయం ఏర్పడుట వలన మున్సిపల్ కమిషనర్హూహూశ్రీనివాస్ గౌడ్ స్వయంగా పాల్గొని వీధి వ్యాపారులను రోడ్డు పై నుండి వెనకకు జరిపించి కూర్చోబెట్టడం జరిగింది కమిషనర్ మాట్లాడుతూ విధి వ్యాపారం చేసుకునేవారు రోడ్డు మీద కాకుండా వెనుకకు జరిపి కూరగాయలు అమ్ముకోవాలని తెలిపినారు..

దుకాణ యజమానులు రోడ్లపై అడ్వటైజ్మెంట్ బోర్డులు పెట్టి వీధి వ్యాపారులకు ఆటంకం కలుగజేసినచో మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకొనబడును తోపుడు బండ్లు రోడ్లపై వచ్చి వ్యాపారం చేసినచో కఠిన చర్యలు తప్పవని తెలిపినారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ ముజీబ్ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు



# గంగనాల ఆయకట్టుకు నీటిని విడుదల చేయాలి

## బిజెపి మండల అధ్యక్షులు లింగారెడ్డి



**గూడ రమేష్, ప్రత్యక్ష సాక్షి, ఇబ్రహీంపట్నం**

భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం మండల కార్యవర్గ సమావేశం మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు బాయి లింగారెడ్డి మాట్లాడుతూ సదర్మాట్ ప్రాజెక్టు నుండి గంగనాల ఆయకట్టుకు నీటిని విడుదల చేయాలని సుమారు 300 ఎకరాల భూమి ఇక్కడ రైతులు ఇస్తే కనీసం ఇక్కడి రైతులకు నీళ్లు ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. అప్పటి ప్రభుత్వంలో వున్నా ఎమ్మెల్యే కనీసం రైతుల కోసం ఆలోచించలేదని, ఇపుడు ఉన్న ఎమ్మెల్యే ఆ ప్రాజెక్టు గురించి మాట్లాడితే విడ్డూరంగా ఉందని, గత ప్రభుత్వం హయాంలోనే ఈ ప్రాజెక్టు పనులను ప్రారంభించిశీదని, అప్పుడే ప్రాజెక్టు డైజెన్ మార్చాలని కోరవాల్సిందని, ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచన చేసి గంగనాల ఆయకట్టుకు నీటిని విడుదల చేసి రైతులకు శాశ్వతం పరిస్కారం చూపించాలని డిమాండ్ చేశారు.

లేని పక్షంలో పెద్ద మొత్తంలో ఆందోళన చేపడతామని అన్నారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శులు సుంచు రణధీర్, పంతంగి వెంకటేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి పీసు రాజేందర్ రెడ్డి, జిల్లా నాయకులు గడ్డం సంజీవ్ రెడ్డి, రాపెల్లి సురేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు బోడ నవీన్ రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు సురేష్, బీజేవైఎం నాయకులు రాజారెడ్డి, మనోజ్, నరేందర్, భాస్కర్, భోజశీదర్, బూత్ అధ్యక్షులు శ్రీకాంత్, రాజేందర్, కిరణ్, రవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి ఆషాడం గోరింటాకు వేడుకలతో కళకళలాడిన జ్ఞానోదయ కళాశాల..



**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో మంగళవారం ఆషాడం గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు..

ఈ కార్యక్రమానికి సీడీపీఓ డి పద్మ ఇబ్రహీంపట్నం మాజీ జడ్పీటీసీ జంగిలి సునీత ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థినులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు ఆషాడ మాసం విశిష్టతనుహూహూగోరింటాకు సంప్రదాయం ప్రాముఖ్యతను వివరించిన అతిథులు మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు చేరవేయాలని పిలుపునిచ్చారుహూహూవిద్యార్థినులు గోరింటాకు అలంకరణలు సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ ఇల్లేందుల శ్రీనివాస్ ప్రిన్సిపల్ వెంకట్హూహూఅధ్యాపకురాళ్లు భవానిహూహూస్వప్న మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# రైతు అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం..

## రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న... ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

రైతు అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యంమని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి తో కలిసి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్‌నినో,వర్షాభావ పరిస్థితు లకు అనుగుణంగా అనుసరిం చాల్సిన వ్యూహాలపై సంబం ధిత అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రత్యామ్నాయ పంటలు, నీటి సంరక్షణ పద్ధతులపై రైతులు అవగాహన కలిగి ఉండాల న్నారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా జొన్న,సజ్జ, పెసర, మినుము,కంది వంటి పంటలను ఎంచుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లో నీటి ఎద్దడి మరింత తగ్గే అవకాశం ఉన్నం దున వరి వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని సూచించారు. భూగర్భ జలాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించి రైతులకు సరైన సమాచారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉద్యాన పంట లైన పండ్లు, కూరగాయలు, ఆయిల్ ఫామ్ పంటల సాగును పెంచేలా వ్యవసాయ,ఉద్యాన శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఆరుతడి పంటలు పండించుకునే విధంగా రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుం దన్నారు. వరి కాకుండా అరితడి పంటలు సాగు చేస్తున్న రైతు లకు మెమెంటోలను అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు సావిత్రి,జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్, స్థానిక సర్పంచ్ శంకర్, పర్వతగిరి గ్రామశాఖ అధ్యక్షు లు కుసం రామచందర్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు వెంకటేశ్వర రావు, ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్ గొడుగు బిక్షపతి, ఐనవోలు దేవస్థానం డైరెక్టర్ వెంకన్న,మండల, గ్రామ,ముఖ్య నాయకులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు అనే ఆయుధాన్ని సద్వినియోగం చేసుకోవాలి : డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ





**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

"ఓటు అనే ఆయుధాన్ని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్క ర్ మనకు అందించారు. ప్రజా స్వామ్యాన్ని బలోపేతం చేసే, ఈ అమూల్య మైన హక్కును ప్రతి ఒక్కరూ బాధ్యతతో వినియోగించు కోవాలి" అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు. వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు అరవై వార్డు డివిజన్ పరిధిలో కొనసాగుతున్న ఓటరు జాబి తా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను డివిజన్ అధ్యక్షులు పున్నం, మాజీ కార్పొరేటర్ నాగరాజుతో కలిసి డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని, పేర్లు, చిరునామాలు మరియు ఇతర వివరాలలో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సరిచేసుకోవా లని సూచించారు. ప్రజాస్వా మ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును తప్పని సరిగా వినియోగించి ప్రజా స్వామ్య విలువలను పరిరక్షిం చాలని పిలుపు నిచ్చారు.

అలాగే బూత్ లెవల్ అధికారు లు,పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పని చేసి ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, నవీన్, సాజిద్, మీనా ప్రసాద్ స్వప్న కమల్ కిషోర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రైనేజీల్లో సిల్టేషన్ తొలగింపు : మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ

**ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్**

సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలో వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పదవ వార్డులో అవార్డు కౌన్సిలర్ , వైస్ చైర్మన్ అంతటి పుష్పలత తో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ , కమిషనర్ టి, రమేష్ ఆధ్వర్యంలో జెసిబి తో డ్రైనేజీలో సిల్టేషన్ కార్యక్రమం మంగళవారం చేపట్టడం జరిగినది, అలాగే ప్రజలకు డ్రైనేజీల్లో చెత్తా చెదారాన్ని వేయకూడదని తడి చెత్త పొడి చెత్త వేరు చేయాలని సూచించడం జరిగినది, ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎస్.ఐ.ఆర్ నమోదులో యువకులు చురుకుగా పాల్గొనాలి : మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి



**శేరిలింగంపల్లి( ప్రత్యక్ష సాక్షి)**

చందానగర్ డివిజన్ ప్రజ్ఞా డిగ్రీ అండ్ పి.జీ కాలేజ్ లో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఎస్.ఐ.ఆర్ అవగాహన కల్పించడం జరిగినది. చదువుకునే విద్యార్థులు ఓటు ఉన్న వారు ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంలో ఓటు నమోదు చేసుకోవాలని,మరియు వారి తల్లితండ్రులకు,బంధువులకు ఫారం నింపడం లో సహాయ సహకారాలు అందించాలని. మీ ఓటు...మీ హక్కు.. మీ బాధ్యత అని ప్రతి ఒక్కరు గ్రహించాలని,భారత ఎన్నికల సంగం చేపట్టిన ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంలో అర్హులైన ఓటరు తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా ధ్రువికరించుకోవలని,ఇతరులకు కూడా సహకరించాలని,ఓటు హక్కు కలిగి ఉంటేనే ప్రజాసౌమ్యం పరిరక్షణలో, సమాజంలో గౌరవ మర్యాదలు ఉంటాయి అని,అందుకే ప్రతి ఒక్కరు ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంన్నీ విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాజు,చందర్ రావు,సలీం,శభన బేగం, శ్రీనివాస్(బాబులు),నగేష్ రెడ్డి,వంశీ రెడ్డి,జె.వీ.రావు అనంత రెడ్డి,అంజి యాదవ్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరి శ్రీ వేద హైస్కూల్లో బోనాల పండుగ సంబరాలు..

**యాదవరావు ప్రత్యక్ష సాక్షి కోటగిరి**

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని మంగళవారం రోజున శ్రీ వేద హై స్కూల్ లో ఘనంగా బోనాల పండుగ జరుపుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు చేస్తూ డీజే చప్పుల మధ్య సంస్కృతి సంప్రదాయాల మధ్య బోనాల ఊరేగింపు అవగాహనకు సంప్రదాయాలను చిన్నారులకు తెలియజేసేందుకు శ్రీ వేద హై స్కూల్ యజమాన్యం ఈ సంబరాలను నిర్వహించింది ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com